# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి నెల్లూరు
సోమవారం ఫిబ్రవరి 26 2024 పేజీలు : 8






## క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తాం : మాజీ మంత్రి సోమిరెడ్డి




7

---

- గూడూరు లో తెదేపా జెండా ఎగరవేస్తాం
- గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్
- దళితుల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం
- గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్
- నిన్న విడుదల చేసిన అభ్యర్థులను చూస్తే తెలుస్తుంది - బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ
- దళిత ద్రోహి సీఎం జగన్ మోహన్ రెడ్డికి గుణపాఠం చెప్పాలి.
- వైకాపాను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి
- ప్రతి కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుంటా
- కార్యకర్తల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేను
- మీరే నా బలం బలగం
- ఎల్లవేళలా మీకు అండగా ఉంటా

# గూడూరులో... హిస్టరీ రిపీటవుద్ది

### చంద్రబాబుకు గూడూరును గిఫ్ట్ గా ఇస్తా.. పాశం సునీల్ కుమార్

8



టీడీపీ, జనసేన శ్రేణులందరిని కలుపు కొని వెళ్లి గూడూరు నియోజకవర్గ గడ్డపై రెండు పార్టీల జెండాలను రెపరెపలాడిస్తానని గూడూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం టీడీపీ అధినేత చంద్రబా బునాయుడు విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో గూడూరు నియో జకవర్గం నుంచి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అవకాశం అల్పించారు. దీంతో నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి టీడీపీ-జనసేన నాయకులు, కార్యర్తలు, మద్దతుదారులు, అభిమానులు గూడూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ-జనసేన పార్టీ ల ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులందరిని సమన్వయ పరుచుకుని అందరిని కలుపు కుని తిరుపతి జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గూడూరు నియో జకవర్గంలో టీడీపీ-జనసేన జెండాలు రెపరెపలాడించి అధినేత చంద్ర బాబునాయుడికి గిఫ్ట్ ఇస్తామన్నారు. తనకు అవకాశం కల్పించిన టీడీపీ అధినేత చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)





---



# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

- వైసీపీ అరాచకపాలనకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్న మాజీ మంత్రి నారాయణ
- 3, 4, 5వ డివిజన్ లో వైసీపీని వీడి టీడీపీలోకి భారీగా వలసలు
- పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికిన నారాయణ, కోటంరెడ్డి
- నెల్లూరు నగరంలోని పాత చెక్‌పోస్ట్ సెంటర్ నుంచి సభావేదిక వద్దకు భారీ బైక్ ర్యాలీ
- నారాయణకు క్రేన్ సాయంతో గజమాలతో సత్కరించిన టీడీపీ శ్రేణులు, అభిమానులు
- టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తాం
- శ్రమను నమ్ముకుని పైకొచ్చా... ప్రజలకు న్యాయం చేయడమే తమ ధ్యేయం
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీయిస్తాం
- నెల్లూరును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన డాక్టర్ పొంగూరు నారాయణ



మాజీ మంత్రి నారాయణను గజ మాలతో సత్కరించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

2

---

## ప్రజలకు ఇచ్చిన హామీలు...
# సంపూర్ణంగా అమలు చేశాం

- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



ప్రజాప్రశ్న సోమవారం 26 ఫిబ్రవరి 2024

# గూడూరులో... హిస్టరీ రిపీటవుద్ధి







**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** శ్రమను నమ్ముకుని ఎదిగిన తాను డబ్బులు సంపాదించుకోడానికి రాజకీయాల్లోకి రాలేదని... కష్టం విలువ తెలుసు కాబట్టే సొంతూరికి మేలు చేయాలని, నిరుపేద ప్రజలకు న్యాయం చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 3, 4, 5వ డివిజన్ల పరిధిలోని పలువురు వైసీపీని వీడి భారీగా టీడీపీలో చేరిక సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక చెక్‌పోస్ట్ సెంటర్ నుంచి అభిమానులు, టీడీపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారు. క్రైన్‌తో భారీ గజమాలతో నారాయణను టీడీపీ శ్రేణులు, అభిమానులు సత్కరించారు. పూలవర్షం కురిపించారు. భారీ బైక్ ర్యాలీగా సభావేదిక వద్దకు ప్రజల జైజై నాధాల నడుమ సభావేదిక వద్దకు నారాయణ చేరుకున్నారు. 3, 4, 5వ డివిజన్ల పరిధిలోని పలువురు భారీగా మాజీ మంత్రి డాక్టర్ నారాయణ, కోటంరెడ్డిల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. తామెప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎప్పుడు ఏ సమయమైనా తనను కలవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 2014లో తాను ఎన్నికల్లో పోటీ చేయలేదని తెలిపారు. అయినప్పటికీ ఎమ్మెల్సీగా ఎన్నికై... తాను పుట్టిన సొంతూరికి ఏదోక మంచి చేయాలనే ఉద్దేశంతో ఎంతో డెవలప్‌మెంట్ చేశానని చెప్పారు. కానీ ఈ దఫా ప్రత్యక్ష రాజకీయాల్లో తాను పోటీ చేస్తున్నారని... గతంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే నెల్లూరును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. తాను పుట్టి పెరిగిన ఊరిని డెవలప్‌మెంట్ చేయడమే తన ధ్యేయమని తెలియజేశారు. నెల్లూరులో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎండ్ టు ఎండ్ రోడ్లు వేయించామని చెప్పారు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి తీరుసుకొచ్చి దాదాపు 95 శాతం పనులు పూర్తి చేస్తే... మిగిలిన కొద్ది పనులు చేయలేక అవగాహన లేని వైసీపీ పాలనకు ఆ పథకాన్ని గాలికొదిలేశారని మండిపడ్డారు. దీంతో నేటికీ అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిరుపయోగంగా మారి... దోమలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. అయితే టీడీపీ ప్రభుత్వం రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజిని తొలుత పూర్తి చేసి... దోమలు లేని నెల్లూరుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చేలా టిడ్కో ఇళ్లను పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. తాను తాటాకుల గుడిసెలో పుట్టి పెరిగానని, పేదరికం కష్టాలు తెలుసన్నారు. అందుకే పేదవారందరికీ గూడు కల్పించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. శ్రమను నమ్ముకుని ఎదిగిన తాను డబ్బులు సంపాదించుకోడానికి రాజకీయాల్లోకి రాలేదని... కష్టం విలువ తెలుసు కాబట్టే సొంతూరికి మేలు చేయాలని, ప్రజలకు న్యాయం చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే టిడ్కో ఇళ్లను పేదవారికి ఇవ్వడంతో పాటు నిరుపేదల ఆకలి తీర్చేలా అన్నక్యాంటీన్లను రీ ఓపెన్ చేస్తామని ఈ సందర్భంగా నారాయణ ప్రజలకు హామీ ఇచ్చారు. నెల్లూరులో సమస్యలన్నింటిని అనతికాలంలోనే పరిష్కరించి స్మార్ట్ సిటీగా మార్చడమే తన ధ్యేయమని ఘంటాపథంగా చెప్పారు. తన దృష్టిలో రాజకీయంగా ప్రత్యర్థులెవరు లేరని, సమస్యలను పరిష్కరించడం, నిరుపేదలకు అన్నీ వసతులు కల్పించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. నిరుపేదల జీవనోపాధులు మెరుగుపరిచేలా కుటీరపరిశ్రమల ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. మరుగుదొడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేస్తే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. సంగం బ్యారేజి నుంచి స్వచ్ఛమైన తాగునీటిని నెల్లూరు నగరంలోని ఇంటింటికి అందజేస్తామన్నారు. ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా మరచిపోయిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజాధరణతో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని పూర్తి చేస్తామని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు. ప్రజలంతా టీడీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు, 3, 4, 5వ డివిజన్ల ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన

**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట పట్టణంలో రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం విజ్ఞాన ప్రదర్శన అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగదీష్ చంద్ర రెడ్డి గ్రూప్ డైరెక్టర్ ఎస్ డి ఎస్ సి, ఎస్ హెచ్ ఏ ఆర్, సూళ్లూరుపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ అధ్యక్షులు రాజా గారు ఫిజిక్స్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం శెట్టి గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పూజా గారు పాల్గొని మొదటి గా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించారు ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధస్సును నువ్వు పదును పెట్టి దిశగా తమ ఆలోచనలు తీర్చిదిద్దుతున్నారు విద్యార్థులకు చదువుతోపాటు వారిలో నైపుణ్యాన్ని తీసే విధంగా రవీంద్ర భారతి పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు మరియు దేశానికి మంచి పేరు ప్రతిష్టను తేవాలని కొనియాడారు అనంతరం సైన్స్ ఎక్స్పోలో నైపుణ్య చూపించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతి ప్రధాన చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



## ప్రజలకు ఇచ్చిన హామీలు సంపూర్ణంగా అమలు చేశాం



**నెల్లూరు/ముత్తుకూరు (ప్రతినిధి ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలన్నీ సంపూర్ణంగా అమలు అయ్యాయని, అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ముత్తుకూరు మండలం పంటపాలెం గ్రామంలో 20.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ , 23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం సుబ్బారెడ్డి పాలెంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన బహుళ ప్రయోజన వ్యవసాయ గోడౌన్ ను మంత్రి కాకాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియా తో మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంత మన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయం వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకు వచ్చామన్నారు. రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూర్చి గ్రామంలోనే ఆర్ బి కే లను నిర్మించి, రైతులకు కూడా ఒక కార్యాలయం ఉండేలా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల తోపాటు బహుళ ప్రయోజన వ్యవసాయ గోడౌన్లను కూడా నిర్మించి ప్రారంభిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామని చెప్పారు. గ్రామాల్లో పలు రకాల భూ సమస్యలు పరిష్కరించి, అర్హత గల వారికి ఆయా భూములపై సర్వ హక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, భూమి పట్టాలు అందించామని, ఇంకా మిగిలి ఉన్న వారికి కూడా పట్టాల అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఈ ఐదేళ్ల కాలంలో కనీసం ఐదు సార్లు తగ్గకుండా పర్యటించామని స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గం చూపించామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. గత మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని, త్వరలోనే సరికొత్త మేనిఫెస్టోను ముఖ్యమంత్రి రూపొందించి ప్రకటించేందుకు ప్రజల ముందుకు వస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సభలకు అపూర్వ స్పందన వస్తుందని, ప్రజలందరూ తమకు మంచి చేసిన నాయకుడిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా కాకాణి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గం ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా ఇప్పటికే 5 సార్లు ఓడిపోయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి పోటీ చేసేందుకు చంద్రబాబు నాయుడు టికెట్ తొలి జాబితా లో నిరాకరించారని ఎద్దేవా చేశారు. తొలుత పంటపాలెం లో వైఎస్ఆర్ సీపీ నాయకులు మారు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు భారీ ఎత్తున బైకు ర్యాలీ తో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, ఈదూరు రామ మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, పంటపాలెం సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, నెల్లూరు శివ ప్రసాద్, రాగాల వెంకటేశ్వర్లు, ఎంపిపి గండవరం సుగుణ, నారికేళ పల్లి సర్పంచ్ కృష్ణవేణి, దువ్వూరు వారి పాలెం సర్పంచ్ ఏ. కృష్ణవేణి, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, సన్నరెడ్డి దయాకర్ రెడ్డి, పాముల శ్రినయ్య, చెంగా రెడ్డి, పలువురు ఎంపిటిసి లు శ్రినమ్మ, రావి విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ కరుణాకర్, వసంత్ కుమార్ రెడ్డి, బాలస్వామి, మహేష్, భాస్కర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, డాక్టర్ చందన ప్రియ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
సోమవారం 26 ఫిబ్రవరి 2024

# భోళా శంకరుడు కంకణాల రామ్మోహన్ రావు



**మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరం**

**ఓజిలిలో ఘనంగా కంకణాల రామ్మోహన్ రావు జయంతి వేడుకలు**

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** బిఓజిలి తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నాయకులు, దివంగత కంకణాల రామ్మోహన్ రావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. యువనేత కంకణాల ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఓజిలి టీడీపీ సీనియర్ నేత వల్లూరు సూర్య ప్రకాష్ రావు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ నాయకుడిగా ఆయన భోళా శంకరుడు అని పేరు తెచ్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. ముక్కుసూటి తనం, దృఢమైన మనస్తత్వం, సేవా భావం కలిగినటువంటి ఆయన విలక్షణ రాజకీయ నేతగా పేరుగాంచారని ఆయన అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు, పాడి వెంకట సుబ్బయ్య, అలాబక్షు, శ్రీనివాసులురెడ్డి, వల్లూరు మురళీధర్, సూరి రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, ఖలీల్, పురుషోత్తం రాజు, కార్తీక్ రాజు, రఫీ, వెంకటేశ్వర్లు నాయుడు తదితర నియోజకవర్గ వ్యాప్తంగా నేతలు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించి యువనేత ప్రసాద్ నాయుడికి ఓదార్పునిచ్చారు.

# పిచ్చోళ్లకు పచ్చ గుడ్డ ఏసీ హ్యాపీ...

**క్రిష్ణా రెడ్డి పైనెల్లూరు వెంకటేశ్వర రెడ్డి ఆగ్రహం...**



**కావలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టిడిపి ఇన్చార్జిగా కొత్తగా నియమించబడిన కావ్య కృష్ణారెడ్డి కిందిస్థాయి రాజకీయాలు చేసుకుంటూ వచ్చి ఇప్పుడు దారిన పోయే పిచ్చి వాళ్లకు పచ్చ కండువాలు కప్పి టిడిపిలో చేరికలు అని చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందని నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి 25 వ వార్డు ఇన్చార్జి నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి తెలియజేశారు. 16వ వార్డులో నివసిస్తున్న వారికి టిడిపి కండువా కప్పి 25 వ వార్డు అని రాయడంపై కనీసం అవగాహన లేదని అర్థమవుతుందని తెలియజేశారు. అంతేకాకుండా 25 వ వార్డు నుండి వింత వెంకటేశ్వర్ రెడ్డి (ఇందిరమ్మ కాలనీ) ఆలియాస్ పిచ్చోడుకి నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి కి ఏమిటి సంబంధం అని తెలిపారు. పిచ్చోళ్లను బావమరిదిగా చిత్రీకరించడం వెనుక దురుద్దేశం అర్థం అవుతుందని తెలియజేశారు. నా సతీమణి మాజీ కౌన్సిలర్ నెల్లూరు సీతారావమ్మ కాగా తమ్ముడు నా బావమరిది వాసిపల్లి రవీంద్రారెడ్డి అని తెలియజేశారు. బీటెక్ ఎంటెక్ పీహెచ్డీ వంటి చదువులు చదివి లెక్చరర్ గా ఉన్నారని తెలియజేశారు. నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి బావమరిది వింత వెంకటేశ్వర రెడ్డి అని తప్పుడు రాతలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కావలి పట్టణంలో 25 వార్డు వైఎస్సార్సీపీకి కంచుకోట అని తెలియజేశారు. 2014, 2019 భారీ మెజార్టీ రావడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా 2024లో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించుకుంటానని తెలియజేశారు.

# టీడీపీలోకి కట్టా సోదరుడు..?



**వైసీపీకీ గుడ్ బై దిశగా వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు కట్టా వెంకటరమణా రెడ్డి?**

**వేమిరెడ్డికి అత్యంత సన్నిహితుడు**

**నెలవలతో సత్సంబంధాలు..స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై అసంతృప్తి**

**చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరికకు రంగం సిద్ధం**

**నాయుడుపేటలో మారుతున్న తాజా పరిణామాలు**

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మండలంలో మేనకూరు సెజ్ పరిధిలో గట్టి పట్టు ఉన్న కట్టా సుధాకర్ రెడ్డి సోదరులలో ఒకరైన వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు కట్టా రమణ రెడ్డి త్వరలో టీడీపి పార్టీ లో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నెల్లూరు ఎంపి వేమారెడ్డి ప్రభాకర్ రెడ్డి అత్యంత సన్నిహితుడుగా కట్టా రమణారెడ్డి ఉన్నారు. ఇటీవల ఎంపి వేమారెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపి పార్టీ లో చేరనున్న నేపథ్యం లో ఆయన కూడ టీడీపి పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది. గత కొంతకాలంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్యతో కట్టా రమణ రెడ్డి సోదరులు బహిరంగంగా వ్యతిరేకించి ఎమ్మెల్యే గా సంజివయ్య వద్దు అన్నా సమావేశాల ఏర్పాటు చేసి పార్టీ అధిష్ఠానం వద్ద గట్టి ఒత్తిడి చేశారు. కానీ వైసిపి పార్టీ తిరిగి ఎమ్మెల్యేగా సంజీవయ్యను ప్రకటించడంతో అసంతృప్తి నేతలు, కార్యకర్తలు కొంత నిరాశ చెందారు. ఈ నేథ్యంలోనే టీడీపి పార్టీ వైపు అసంతృప్తి నేతలు, కార్యకర్తలు చేరేందుకు సిద్ధం అయినారు. టిడిపి పార్టీ అభ్యర్థి గా పనబాక లక్ష్మి కుటుంబ సభ్యులు ఎవరి పోటీ చేసిన వైసిపి నేతలు, పార్టీ కు వ్యతిరేకంగా టీడీపి పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని ఆలోచన ఉన్నారు కానీ మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం కుమార్తె విజయశ్రి పేరు ఖరారు కావడం నెలవల సుబ్రమణ్యం తో కట్టా కుటుంబంకు మంచి అనుబంధం కలిగి ఉంది. దీనితో వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు కట్టా రమణ రెడ్డి మార్చి 2 వ తేదీన టీడీపి పార్టీ లో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే వైసిపి పార్టీ నుంచి సూళ్లూరుపేట నుంచి పలువురు నేతలు కార్యకర్తలు టీడీపి పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది.



## కిలివేటిని పరామర్శించిన ఎంపీ గురుమూర్తి

**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి కాదలూరులోని కిలివేటి ఇంటికి వెళ్ళి ఆమె మృతి పట్ల సంతాపం తెలియజేశారు. కుటుంబసభ్యులు మనోధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అల్లూరు అనిల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైసీపీని గద్దె దించుతాం బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ప్రజా పోరు యాత్రలో భాగంగా, నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని నారాయణరెడ్డి పేట, కొత్తకలువా సెంటర్ నందు ప్రజా పోరు యాత్ర నిర్వహించడం జరిగినది. జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీని గద్దె దించుతామని, పథకాలు కేంద్రం ఇస్తుంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లేసుకుంటూ పబ్బం గడుపుతుందని, ఇసుక, గ్రావెల్, మైనింగ్ మాఫియా పెరిగిపోయిందని, రాబోయే రోజుల్లో ఇదే ప్రభుత్వం కొనసాగితే ప్రజల ఆస్తులు దోచేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గం కన్వీనర్ ఈశ్వరయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘునాథ్ రాజు, ప్రజా పోరు యాత్ర కన్వీనర్ పెంచలయ్య , మండల అధ్యక్షులు పంది మస్తానయ్య పల్నాటి సూరి,, కే వెంకటేశ్వర్లు ,ఫణి రాజు , జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ , వెంకటేశ్వర్లు ,మల్లికార్జున చిలకపాటి శ్రీనివాసులు , సత్యనారాయణ, శ్రీనివాసులు , మదన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నూతన కార్యవర్గం ఎంపిక

**అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్రయ్య, నారాయణ**




**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యవర్గాన్ని ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, సహాయ కార్యదర్శులు చంద్ర శేఖర్ రెడ్డి, సర్దార్ శివ కుమార్ ల ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షులుగా సీహెచ్. శివ కుమార్, గౌరవ సలహాదారుగా సీహెచ్. ప్రభాకర్, అధ్యక్షులుగా ఎంబేటి చంద్రయ్య, కార్యదర్శిగా కే. నారాయణ, ఉపాధ్యక్షులుగా పెంచలమ్మ, కృష్ణ, చాంద్ బాష, రాఘవులు, సహాయ కార్యదర్శులుగా మురళి, భాస్కర్, శ్రీనివాసులు, వెంకటయ్య, కోశాధికారిగా బీ. శ్రీనివాసులు, 12 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ, ముఠా వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 26 ఫిబ్రవరి 2024

# డాక్టర్ యామిని ఉచిత వైద్య సేవలు అభినందనీయం



-ఆరిమేనుపాడు గ్రామంలో నిరుపేదలకు ఉచిత మెగా వైద్యశిభిరం
-వైద్య శిబిరాన్ని ప్రారంభించిన
-జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు,
-ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు
-వైకాపా సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు
-ఉప సర్పంచ్ వైకాపా నాయకులు గుంటమడుగు సుకుమార్ రాజు
-వైకాపా సీనియర్ నాయకులు కొండూరు వెంకట సుబ్బరాజు
-మాజీ సర్పంచ్ కొండూరు ఈశ్వర్ రాజు

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో డాక్టర్ యామిని ఆరిమేనుపాడు గ్రామంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు,
ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు వైకాపా సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు ఉప సర్పంచ్ వైకాపా నాయకులు గుంటమడుగు సుకుమార్ రాజు అన్నారు. వైకాపా సీనియర్ నాయకులు కొండూరు వెంకట సుబ్బరాజు,మాజీ-సర్పంచ్ .కొండూరు ఈశ్వర్ రాజు,
సర్పంచ్ తిరుపతి పోలయ్య అరిమేనుపాడు సర్పంచ్ ఆదివారం నెల్లూరులోని ప్రముఖ హాస్పిటల్ యామిని న్యూరో కేర్ సహకారంతో డాక్టర్ యామిని ఆధ్వర్యంలో ఓజిలి మండలం లోని ఆరిమేనుపాడు గ్రామంలో పేదల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. డాక్టర్ యామిని సహకారంతో ఆరిమేనుపాడు గ్రామంలో దాదాపు 150 మందికి కుపైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యామిని మాట్లాడుతూ తీర ప్రాంత ప్రజల సౌకర్యార్థం క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలున్న ప్రాంతంలో వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరంలో అనేక రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈసీజి, ఈఎంటీ, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అవసరమైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ్రపక్షవాతము,పక్షవాత నివారణ మూర్ఛవ్యాధి,తలనొప్పి, మైగ్రేన్, తల తిరగడం,దీర్ఘకాల నొప్పులు,వెన్నుపూస, డిస్క్ సమస్యలు,మెడ, నడుమునొప్పి, నరాల బలహీనత, నీరసం,కండరాల బలహీనత, కాళు ౹ లాగటం,తిమ్మిర్లు, మంటలు, బిపి (రక్తపోటు), షుగరు,విషజ్వరాలుఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.
జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు,
ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు
వైకాపా సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు
ఉప సర్పంచ్ వైకాపా నాయకులు గుంటమడుగు సుకుమార్ రాజు వారు మాట్లాడుతూ డాక్టర్ యామిని ఆధ్వర్యంలో పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం అభినందనీయం అన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో డాక్టర్ యామిని ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేయడం గొప్ప విషయమనితెలిపారు.ప్రజల సౌకర్యార్థం క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిరుపేదలున్న ప్రాంతంలో వైద్య శిభిరం ఏర్పాటు చేయడం, వారికి ఉచితంగా మందులు ఇవ్వడం మంచి శుభ పరిణామం అని అన్నారు. వైద్య శిబిరంలో రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈఎన్ టీ, ఎక్సరే అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం, పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం అభినందనీయం అన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ఆరిమేనుపాడు గ్రామంలో ఉంచడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ ప్రాంత నిరుపేదలకు నాణ్యమైన వైద్యం, ఉచిత మందులు అందించడమే కాకుండా వారి గడప వద్దకు చేరుకోవాలనే లక్ష్యంతో వైద్య శిబిరాన్ని డాక్టర్ యామిని నిర్వహించిందని వారు ఆమెను కొనియాడారుఅన్నారు. ఈ కార్యక్రమంలో(హెల్త్ అసిస్టెంట్) పెద్ద పరియ కన్నా వెంకట రమణయ్య, వైకాపా నాయకులు అజమతుల్లా, గిరిజ, లాయర్ రామచంద్ర రాజు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యంనాయుడు వైసీపీ పార్టీకి రాజీనామా

**బుచ్చిరెడ్డిపాలెం ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యంనాయుడు వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. వైసీపీ పార్టీలో కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనను గౌరవించి జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పదవి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.జొన్నవాడ దేవస్థానం అభివృద్ధిలో తనకు అన్ని విధాల సహకరించిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డితోపాటు దాతలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.అనివార్య కారణాలు వల్ల తను వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నానే తప్ప ఆ పార్టీలో ఏ నాయకులతో కూడా తనకు విభేదాలు ఏమీ లేవని పేర్కొన్నారు.వైసిపి పార్టీకి రాజీనామా చేసిన లేఖను ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి పంపించనున్నట్లు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీకి మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రాజీనామా

**నేడో రేపో నిర్ణయం తీసుకోబోతున్నట్లు విశ్వాసనీయ సమాచారం!!!**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తాజా సమాచారం. ఆయన ఆదివారం తన అభిమానులు కార్యకర్తలతో మాట్లాడి తుది నిర్ణయాన్ని ప్రకటించబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత కొంతకాలం నుంచి తెలుగుదేశం పార్టీకి ఆయన దూరంగా ఉన్న విషయం అందరికీ విదితమే!.. ఎలాంటి మచ్చలేని జననేతగా ప్రజల్లో గుర్తింపు పొందిన విష్ణువర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తే కావలి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీకి కోలుకొని దెబ్బ తగలటం ఖాయమని అటు ప్రజలు ఇటు రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయాలు వ్యక్తం చేయటం విశేషం.

# 26న ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

### ఎఎస్ఎల్ లో భాగంగా ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన ఎస్పీ, జెసి

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల ఫిబ్రవరి 26వ తేదీన చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయం రానున్నారని, సీఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, ఎస్పి మలిక గర్గ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఎ ఎస్ ఎల్ లో ( ముందస్తు భద్రత లైజన్) భాగంగా ఆదివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కలిసి సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల ఫిబ్రవరి 26న (నేడు) ఉదయం 9.35గం. కు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 9.45 గం.లకు చిత్తూరు జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొనటానికి హెలికాప్టర్ లో



బయల్దేరి వెళ్లనున్నారనీ, తిరిగి మధ్యాహ్నం 03.00 గం.కు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 3.10 గం. లకు గన్నవరం తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఆర్డీవో శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, ఏఎస్పీ లు కులశేఖర్, శ్రీనివాస రావు, డిఎంహెచ్ఓ శ్రీహరి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న సోమవారం 26 ఫిబ్రవరి 2024

# తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయ్ శ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

### ఓజిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు..!!



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె నెలవల విజయ్ శ్రీ ని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదటి జాబితాలో శనివారం ప్రకటించడంతో ఓజిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరం నుండి సూళ్లూరుపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నెలవల సుబ్రహ్మణ్యం నియోజక వర్గ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై నేటి వరకు అలు పెరగని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు నెలవల సుబ్రహ్మణ్యం నియోజకవర్గ ప్రజలకు గుర్తిండిపోయారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశ పెట్టిన కార్యక్రమాలన్నీ నియోజక వర్గం లో నెరవేర్చి నియోజకవర్గంలో ఉన్న పార్టీ నాయకులను కార్య కర్తలను అందరినీ కలుపుకొని పార్టీ కార్యక్రమాలను సకాలంలో నిర్వహించి నియోజకవర్గ ప్రజల లో నెలవల సుబ్రహ్మణ్యం ఎంతో గుర్తింపు పొందారు. నెలవల సుబ్రహ్మణ్యం నియోజకవర్గంలో చేసిన సేవలను గుర్తించిన నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరు పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నెలవల సుబ్రహ్మ ణ్యం కుమార్తె నెలవల విజయ్ శ్రీ ను ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ విజయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం కలిసి కట్టుగా పనిచేసి అధిక మెజార్టీతో గెలి పించుకుంటామని తెలిపారు.

# గూడూరు లో ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ

### ఆర్టీవో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అధికారులు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** గూడూరు పట్టణంలో ఐదు కేంద్రాలలో ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు జరిగాయి. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గూడూరులో ఐదు కేంద్రాలలో గ్రూప్ 2 పరీక్షలు జరిగాయి. స్థానిక డియార్డబ్ల్యు, నారాయణ ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ స్కూల్, ఆది శంకర, ఎస్ కే ఆర్ లతో పాటు కోటలోని ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల్లో పరీక్షలు జరిగాయి. పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఉదయం తొమ్మిది గంటలకే వారి పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. 10 గంటల నుండి ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష రాస్తున్న వారి గుర్తింపు కార్డు, హాల్ టికెట్లు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి లోనికి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను తహాసిల్దార్ కరుణ కుమార్ , డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# టిన్ బీర్లు స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** తిరుపతి జిల్లా గూడూరు రైల్వే పోలీసుల తనిఖీలలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన టిన్ బీర్లు స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసారు. గూడూరు రైల్వే యస్సై కొండప నాయుడు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు రైల్వే సిఐ భుంజగరావు ఆదేశాల మేరకు ఎన్నికల సమయం కావడంతో గూడూరు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి నేరాలు జరగకుండా, అక్రమ మద్యం, నగదు రవాణాకు సంబంధిచి గట్టి నిఘా చేపట్టామన్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి నిర్వహించిన తనిఖీలలో గూడూరు రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫాం చివర అనుమానాస్పదంగా ఉన్న తోటపల్లి గూడూరు మండలం నెల్లూరుకు చెందిన నాగేంద్ర అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయడంతో, అతనివద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన, ఎటువంటి బిల్లులు, రశీదులు లేని 500 యంయల్ టిన్ బీర్లు 48 స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

# టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా భేష్

- ఒకే సారి 118 స్థానాల అభ్యర్థులు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- టీడీపీ జాబితా ప్రకటనతో అయోమయంలో వైసీపీ అధిష్టానం
- అస్తవ్యస్తంగా ఉన్న ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల్లో చంద్రబాబు పాలన అవసరం
- వైసీపీ పాలనలో ఫోన్ తీసి మాట్లాడేందుకు భయపడుతున్న అధికారులు
- అరాచకపాలన ఎక్కువ రోజులు సాగదు
- నెల్లూరు 4, 7 డివిజన్లలో పర్యటించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** టీడీపీ, జనసేన అధిష్టానం ఉమ్మడిగా ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 4, 7 డివిజన్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రజలతో సమస్యలపై ఆరా తీసిన నారాయణ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నింటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో డివిజన్‌లో నారాయణకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది.

ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ 4, 7 డివిజన్లలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీకి అనూహ్యస్పందన వస్తుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరిలోను అరాచకపాలనను తరిమేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. ప్రధానంగా నెల్లూరులో వైసీపీ రౌడీపాలనతో ప్రజల్లో భయం ఏర్పడిపోయిందని చెప్పారు. ఏ సమయంలో ఏం జరుగుతుందోనని నిత్యం భయాందోళన చెందుతున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నేతల్లో పరిపాలన లేదని, రౌడీయిజంతో రాజ్యమేలుతున్నారని దుయ్యబట్టారు. ఎవరైనా ఎదురుతిరిగి మాట్లాడితే అధికారుల చేత వారి ఇళ్లు పగలగొట్టించడమో, షాపులు తొలగించడమో చేస్తున్నారని, ఇది మంచి పద్దతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన వారు అసెంబ్లీలో చట్టాలు చేసి పరిపాలన అందించాల్సిఉంటే... ఆ విధంగా నెల్లూరులో అమలు కావడం లేదన్నారు. ఆ నాయకులు చెబితే అధికారులైనా వినాలని, లేకుండా అధికారులను సైతం మార్చేసే దుర్మార్గపు వైసీపీ పరిపాలన నెల్లూరులో జరుగుతుందని చెప్పారు. ఏడవ డివిజన్‌లో వేణు చికెన్‌షాపును క్లోజ్ చేయడానికి ప్రజాప్రతినిధుల ఒత్తిడితో హెల్త్ ఆఫీసర్ తొలగించడం అందరికీ తెలున్నారు. వాస్తవానికి ఆ హెల్త్ ఆఫీసర్‌ని తానే నియమించానని, తాను ఫోన్ చేస్తే తీయలేదని, వేరే వారి చేత ఫోన్ చేయిస్తే సార్‌ని అర్థం చేసుకోమని చెప్పండి నా పరిస్థితి అని చెప్పడం వెనుక ఆంతర్యమేమీటో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో ప్రజలకు పనులు చేయడం పక్కన పెడితే ఫోన్లు తీసేందుకే అధికారులు భయపడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం శాశ్వితం కాదని, అధికారులే పర్మినెంట్ అన్న విషయాన్ని వారు గుర్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా విషయంలో తాను కఠినంగా వ్యవహరిస్తున్నానని, స్వచ్ఛాయుత పోలింగ్ జరగాలంటే స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ఉంటాని అధికారులకు తెలియజేశానని చెప్పారు. దీంతో ఓటర్ల జాబితాలో మార్పులు జరిగాయని చెప్పారు. టీడీపీ, జనసేన అధిష్టానం ప్రకటించిన జాబితాపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందన్నారు. ఒకే సారి 118 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించడం గొప్ప విషయమని చెప్పారు. అయితే వైసీపీలో ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపోవడం, ఒక వేళ ఇన్‌చార్జ్‌లను నియమించినప్పటికీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతతో వారు ఉంటారో మారిపోతారో తెలియని అయోమయపరిస్థితి నెలకొందని చమత్కరించారు. రానున్న కాలంలో ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే ఖచ్చితంగా టీడీపీ ప్రభుత్వపాలన అవసరం ఉందని చెప్పారు. విజన్ ఉన్న నేత చంద్రబాబునాయుడు నాయకత్వం కావాలని కోరారు. నిన్నమొన్నటివరకు తాను తెలుగుదేశంపార్టీకి ఓటు వేయాలని మాత్రమే కోరానని, ఎందుకంటే తమ నాయకుడు ప్రకటించకుండా తనకు ఓటు వేయమని గతంలో అడగలేదని, జనసేన, టీడీపీ కలిసి ఉండడం అభ్యర్థి ఖరారు కాకపోవడంతో ఇప్పటివరకు ప్రచారం మాత్రమే చేశామని చెప్పారు. అయితే ప్రస్తుతం టీడీపీ, జనసేన అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేయడంతో నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న తనకు ఓటు వేయమని సిటీ ప్రజలందరినీ కోరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం నగర అధ్యక్షులు మామిడాల మధు మాట్లాడారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో డాక్టర్ పొంగూరు నారాయణను గెలిపించుకునేందుకు సైనికుల్లా పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల ఇన్‌చార్జ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న సోమవారం 26 ఫిబ్రవరి 2024

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి పెద్ద పీట వేశారు



**-ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ స్వామి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద రుయా ఆస్పత్రి అనుబంధంగా**

**రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ కు వర్చువల్ గా శంఖు స్థాపన చేసిన భారత ప్రధాన మంత్రి**

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన 5 నూతన ఎయిమ్స్ వైద్య కళాశాలలను నేడు జాతికి అంకితం చేయడం, ఆయూష్మాన్ భారత్ కార్యక్రమం కింద దేశంలోని పలు క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబి) లకు వర్చువల్ విధానంలో శంఖు స్థాపన గుజరాత్ రాజకోట్ నుండి నిర్వహించగా అందులో తిరుపతి జిల్లా లోని ఎస్వీ మెడికల్ కళాశాల అనుబంధ రుయా ఆస్పత్రి ప్రాంగణంలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ కు శంఖు స్థాపన శిలా ఫలకం ఆవిష్కరణ కార్యక్రమానికి ఆం.ప్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కే. నారాయణ స్వామి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, జెసి శుభం బన్సల్, స్విమ్స్ డైరెక్టర్ కం విసి ఆర్ వి కుమార్, డిఎంహెచ్ఓ శ్రీహరి, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖరన్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు తదితర సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్వీ మెడికల్ కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు గౌ. భారత ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ వికస్త్ భారత్ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్, ప్రత్యక్ష ప్రసారం వీక్షించే ఏర్పాటు చేయగా పిఎం వర్చువల్ విధానంలో ఎస్వీ మెడికల్ కళాశాల అనుబంధంగా రుయా సర్వజన ఆస్పత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ కు శంఖు స్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందుకోసం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటుతో వీక్షించే ఏర్పాటు చేయగా పలువురు ప్రముఖులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు. గుజరాత్ రాష్ట్రం రాజకోట్ రేస్ గ్రౌండ్స్ నుండి ప్రధానమంత్రి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కేర్ ప్రాజెక్ట్స్ కింద నేడు దేశంలోని ఐదు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ కళాశాలలను జాతికి అంకితం చేయడం, 200 కు పైగా హెల్త్ క్రిటికల్ కేర్ బ్లాక్ లు సుమారు రూ.11700 కోట్ల పై చిలుకు తో 23 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మెడికల్ సర్వీస్ లు అందించేందుకు పలు ఆసుపత్రులను బలోపేతం చేయడం కొరకు వర్చువల్ గా ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. విసి ప్రత్యక్ష ప్రసారం అనంతరం ఉపముఖ్యమంత్రి, ఎంపీ, జెసి సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్ శిలా ఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి పెద్ద పీట వేశారని, నేడు శంఖుస్థాపన చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా శ్వాస సంబంధిత, తదితర క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సర్వీసులు అందించడానికి ఎంతగానో ఉపయోగకరం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రసూతి అధికారి పార్థ సారథి, జిల్లా టీబీ నియంత్రణ అధికారిని అరుణ సులోచన దేవి, డిపీఎంఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.





## చాగనం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పెళ్ళకురు గ్రామానికి చెందిన చాగనం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు పట్టణ మరియు పరిసర గ్రామాల నుండి కంటి సమస్యలు ఉన్నవారు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు అవసరమైన వారికి మందులు కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు ట్రస్ట్ ఏవో కృష్ణ మాట్లాడుతూ చాగనం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ గౌరీ శంకర్ వారి అమ్మానాన్న పేరు మీద సమస్తను స్థాపించారని జిల్లావ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పెళ్లకూరులో కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం జరిగిందని పేదవారికి ఉచితంగా ఇస్తున్నామనితెలిపారు .

## గున్నం సేవ ట్రస్ట్ సహకారంతో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**గూడూరు ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గున్నం సేవ ట్రస్ట్ సహకారంతో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు రెడ్డి సంఘం సభ్యులు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని దీనికి సహకరిస్తున్న దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,ప్రజేంద్ర రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు 15 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాలో స్వామి అమ్మవార్లకు విశేషాలంకరణ ఏర్పాటు చేసి అర్చకులు సాంప్రదాయబద్ధంగా అంకురారోపణ నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .

## ప్రశాంత వాతావరణంలో ముగిసిన ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలు జెసి శుభం బన్సల్

**27921 మంది అభ్యర్థులకు గాను హాజరైన అభ్యర్థులు - 23171 మంది 82.99 శాతం: జెసి శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి,ఫిబ్రవరి 25: నేటి ఆదివారం ఉదయం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్– 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిసాయని తిరుపతి జిల్లా జెసి శుభం బన్సల్ తెలిపారు. ఆదివారం ఉ. 10:30 గంటల నుంచి మ. 01:00 గంట వరకు గ్రూప్– 2 పరీక్షలు జిల్లాలో 61 పరీక్షా కేంద్రాలలో నిర్వహించడం జరిగిందని 27,921 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 23171 మంది 82.99 శాతం హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, ఓఆర్ఎస్ మెడికల్ కిట్ తో పాటు ఒక ఏఎన్ఎం ఏర్పాటు తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఏపీపీఎస్సీ నిబంధనల మేరకు అన్ని విధాలా పకడ్బందీగా చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించామని, అన్ని శాఖలు సమన్వయంతో పరీక్షల నిర్వహణ విజయవంతమైందని తెలిపారు.



ప్రజాప్రశ్న సోమవారం 26 ఫిబ్రవరి 2024



## బాబు మోహన్ దాస్‌ను పరామర్శించిన మండ్ల సురేష్ బాబు

▸▸ పరామర్శిస్తున్న మండ్ల సురేష్ బాబు, గుండాల ఆదినారాయణ

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు బాబూ మోహన్ దాస్‌ను చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వైసీపీ యువ నాయకులు మండ్ల సురేష్ బాబు, గుండాల ఆదినారాయణ మనుబోలులోని ఆయన స్వగృహంలో ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వినోద్, గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు షేక్. జమాలుల్లా, సభ్యులు నిరంజన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి ప్రజలను కాపాడే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది..

▸▸ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం, 54 వ డివిజన్ లోని ఇస్లాం పేట లో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ. వైసీపీ నుంచి ప్రజలను కాపాడుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని, తనకున్న అనుభవం మొత్తం ఉపయోగించి నారా చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టో తయారు చేశారని అన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు అమలైతేనే ఆర్థిక వ్యవస్థ బలపడి పేదరిక నిర్మూలన జరుగుతుందని, రెండిటినీ కేవలం నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అమలు చేయగలరని కొనియాడారు. కార్యక్రమం లో జహీర్, షాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లును ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, కొత్త కండ్రిగ గ్రామంలో లక్ష్మీ శ్రీనివాస నూతన రైస్ మిల్లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి దంపతులు. ముందుగా రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు అనంతరం రైస్ మిల్ మిషన్ లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యాజమాన్యులు సునీల్ కుమార్ రెడ్డి, దీపిక, చంద్రశేఖర్ రెడ్డి, ఋషెంద్రమనీ గార్లకు రైతులకు అందుబాటులో ఉండి మీ వ్యాపారం దినదిన అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్, ముని కృష్ణారెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, రైస్ మిల్ అశోక్, మిట్ట కండ్రిగ బాబు, శేఖర్, కిషోర్, మునయ్య, నాదముని రెడ్డి, ఆర్కార్డ్ మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తాం..

▸▸ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని మాజీమంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ముత్తుకూరులో ఆదివారం నిర్వహించిన ముగింపు ఉత్సవాల్లో రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంతో యువతకు శారీరక దారుణ్యంతో పాటు మానసికోలాసం కలుగుతుందన్నారు. క్రీడల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు ముత్తుకూరులో మినీ స్టేడియం నిర్మాణానికి స్థలం ఏర్పాటు చేయడంతో పాటు తాము నిధులను మంజూరు చేశామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక కనీసం స్టేడియం నిర్మాణం పట్ల ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిన మంత్రి కాకానిని



సర్వేపల్లి ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మి సురేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, వాణి భవాని, మండల నాయకులు కొదండయ్య, బొలిగర్ల శ్రీనివాసులు, అక్కయ్యగారి ఏడుకొండలు, షఫీ, ఎల్లయ్య, పాల్గొన్నారు. ల



# ఆదిశంకరాలో లో ప్రశాంతంగా గ్రూప్ 2పరీక్షలు

▸▸ గ్రూప్ టు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన

▸▸ గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్





**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** గూడూరు పట్టణంలోని ఆదిశంకర కాలేజీలో గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ పరీక్ష కేంద్రాల వద్ద క్షుణ్ణంగా పరిశీలించి లోపలికిలొపలికి అనుమతిస్తున్నారు. గూడూరు పట్టణంలోని ఆదిశంకర కాలేజీలో లో నిర్వహిస్తున్న గ్రూప్ టు పరీక్షా కేంద్రాలను గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్టంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తూ గ్రూప్ 2పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగ కుండా పక్డబందీ చర్యలు తీసుకున్నారు . పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఏ ఇతర ఎలక్రానిక్ వస్తువులను అనుమతించకుండా ముమ్మర తనిఖీలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల్లోకి క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. మొబైల్ ఫోన్లు కూడ బయటే డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. తీసుకోవాలన్నారు. పరీక్షా నిర్వహణ అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఇతరులు ఎవరు కూడా పరీక్ష కేంద్రాలలో రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల సమీప ప్రదేశాల్లో 144 సెక్షన్ అమలు పరచడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రూప్ 2పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 26 ఫిబ్రవరి 2024

# గూడూరులో... హిస్టరీ రిపీటవుద్ది



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** టీడీపీ ప్రభుత్వ హ యాంలో దళితుల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వం దళితుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని  తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని శనివారం విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు జాబితా చూస్తే బడుగు బలహీన వర్గాలకు ఎస్సీలకు పెద్దపీట వేశారనిగూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్  ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాకే దళితులకు, బీసీలకు,మైనారిటీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పురోగమించాయి టీడీపీ తొలినుంచీ సామాజిక న్యాయానికే కట్టుబడి ఉందని "తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎక్కడా చిన్న తప్పుచేయకుండా, నీతి నిజాయితీలే ఊపిరిగా, ప్రజాభిమానమే సంపదగా బతికిన చంద్రబాబునాయుడిపై తప్పుడు కేసు పెట్టి, 52 రోజుల పాటు అన్యాయంగా జైల్లో బంధించిన విషయం మనం ఎప్పటికీ మర్చిపోలేం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అంతం.. మాలమాదిగల పంతం. ఇదేనినాదంతో జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనను అంతం చేద్దామని దళితులకు బీసీలకు మైనారిటీలకు పిలుపునిచ్చారు . జగన్ రెడ్డిని గద్దె దించడమే లక్ష్యంగా దళితజాతి ఒకే తాటిపై నిలిచి, ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్  మొదటి అభ్యర్థుల జాబితాలో ఎక్కువగా ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చిన ఘనత టీడీపీది శనివారం తొలి జాబితాలో ఎస్సీ వర్గానికి సముచిత ప్రాతినిధ్యాన్ని తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు కల్పించారు అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. 18 సీట్ల వరకు ఎస్సీ మాల, ఎస్సీ మాదిగలకు ఇచ్చారు. ప్రతీ ఎస్సీ నాయకుడు గర్వంగా చెప్పుకునే విషయం టీడీపీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని మరోసారి ప్రూవ్ అయ్యింది.

గత ఐదేళ్లుగా ఎస్సీలను ఈ ప్రభుత్వం అనిచివేసింది ఎస్సీలను కేవలం ఓటు బ్యాంక్ గా భావించారు. అక్రమాలపై ఈసారి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం అని ఆయన అన్నారు. జాబితాలో 63 మంది అభ్యర్థులు పట్టభద్రులు ఉన్నారు. ముగ్గురు అభ్యర్థులు వృత్తిరీత్యా వైద్యులు. ఒక అభ్యర్థి ఐఏఎస్ అధికారిప్రజల ప్రయోజనాల కోసం పని చేసే నాయకులను కూటమి ఎంపిక చేసింది మరోవైపు చూస్తే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితా సంచలనం రేపుతోంది తెలుగుదేశం పార్టీ అభ్యర్థల జాబితాను చూసి తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైంది. వైసీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీసం అభ్యర్థులు దొరకడం లేదు వైసీపీ ప్రకటించిన ఇన్ ఛార్జ్ లు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కారన్న జగన్ వ్యాఖ్యలే దీనికి నిదర్శనం ప్రభుత్వం అణగదొక్కిన ఎస్సీలకు ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించారు. మొత్తంగా ఎస్సీలకు 19 సీట్లు ఇచ్చామని గర్వంగా చెప్పుకుంటున్నాం. నాకు ఈ రోజు సీటు రావడానికి కారకులైన పెద్దలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,బీద రవిచంద్ర,నరసింహ యాదవ్, ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్,ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## చంద్రబాబు నమ్మకాన్ని వమ్ము చేయను..

నాపై నమ్మకంతో తొలి విడతలోనే నా పేరు ప్రకటించినందుకు చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు. ఆయన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా ఈ ఎన్నికల్లో గూడూరు లో టీడీపీ జెండా ఎగురవేస్తాను అని. పార్టీ శ్రేణులు చాలా కసిగా ఉన్నారు. వారందరి సహకారంతో ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తాను అని తెలియజేశారు.

## *గూడూరు లో టీడీపీ, జనసేన జెండాలు ఎగురవేస్తాం...!*

గూడూరు నియోజకవర్గ గడ్డపై టీడీపీ, జనసేన పార్టీల జెండాలు ఎగురవేస్తాం అని. సామాన్యకుటుంబం నుంచి వచ్చిన నాకు అవకాశం కల్పించిన అధినేత చంద్రబాబుకు పాదాభివందనం. టీడీపీ, జనసేన శ్రేణులందరినీ కలుపుకొని జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిచి చంద్రబాబు నాయుడు కిబహుమతిగా ఇస్తాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,కొండూరు వెంకటేశ్వర్లు రాజు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్,ఇశ్రాయల్ కుమార్,నాగేశ్వరరావు,పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో వైసీపీ ఖాళీ...!

*జగన్మోహన్ రెడ్డికి, అతని ప్రభుత్వానికి కౌంట్ డౌన్*

*మొదల్కెందని, మరో 50 రోజులు అందరం కష్టపడితే మన ప్రభుత్వం వస్తుంది అని గూడూరు నియోజకవర్గ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మీ కష్టాలు తీరుస్తానని  గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రజలకు భరోసా కల్పించారు. రోజురోజుకీ వైసీపీ నుంచి టీడీపీలో చేరే వారి సంఖ్య పెరుగుతోందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసరికి వైసీపీ మొత్తం ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకొని, ప్రజలకు తీరని అన్యాయం చేశాడన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు.. రాష్ట్ర ప్రజలు పడుతున్న బాధల్ని అందరూ అర్థం చేసుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మనం ఎంతోమంది ముఖ్యమంత్రుల్ని, ఎన్నో ప్రభుత్వాల్ని చూసి ఉంటాం కానీ స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇంతటి దుర్మార్గమైన ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదన్నారు. ఇకపై చూడబోము కూడా అని చెప్పారు. రాష్ట్ర పౌరులుగా పుట్టిన ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, భవిష్యత్ లో జరగబోయే ఎన్నికలు వైసీపీకి-టీడీపీకి మధ్యనో, వైసీపీకి-జనసేన మధ్యో జరుగుతున్నవి కావని, 5కోట్ల ప్రజలకు జగన్మోహన్ రెడ్డికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. నాలుగేళ్ల 7 నెలల పాలనలో అన్యాయం, అరాచకం, దోపిడీలు, దుర్మార్గాలేనని చెప్పారు. ఎవరికీ మాట్లాడే స్వేచ్ఛ లేదని, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించాడని, అందుకే జగన్ ను అభిమానించేవారు, వైసీపీవారు కూడా రాష్ట్రానికి పట్టిన శని ఎప్పుడు వదులుతుందా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు. జనసేన-టీడీపీ కలిసి ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాయని, రెండు పార్టీలను గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. 4 ఏళ్ల 7 నెలలపాటు కష్టాలు కన్నీళ్లు భరించామని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. జైళ్లకు పంపినా.. వేధించినా.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఆస్తులు, ప్రాణాలు కోల్పోయినా లెక్కచేయకుండా టీడీపీ నేతలు, కార్యకర్తలు పార్టీకోసం పనిచేయాలని కోరారు.*

ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వైసీపీ రానున్న రోజుల్లో పూర్తిగా ఖాళీ అయిపోతుందని గూడూరు తేదేపా ఎమ్మెల్యేగా అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. ప్రజలలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కొత్త ఎత్తుగడతో నేను సిద్ధం అని సభలు పెట్టటం హాస్యాస్పదంగా ఉందని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఆదివారం సుమారు 150 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

వైసిపి నుండి 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చేరారు. వారిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి స్వాగతం పలికారు. గూడూరు మండలం: కొమ్మనేటూరు గ్రామం నందు బాబు షురిటి భవిష్యత్తు కి గ్యారెంటీఇంటిటికీ ప్రచార కార్యక్రమంలో బాగంగా. స్వచ్ఛందంగా గ్రామం నుండి వైసిపి కి చెందిన 150 కుటుంబాల వారు, మండల పార్టీ నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి,కొండూరు వెంకటేశ్వర్లు రాజు గ్రామ నాయకుల అధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీ లోకి పాశిం సునీల్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మాయమాటలతో రాష్ట్ర ప్రజలు మోసపోయారన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంత లాభం కోసం ఆరాటపడమే తప్ప నియోజకవర్గ ప్రజల మేలు కోసం ఆలోచిం చిన దాఖలాలు లేవన్నారు. ప్రజలు ఏ గ్రామానికి వెళ్ళిన ఏ వీధికి వెళ్ళిన అభివృద్ధి చేస్తానని

**రెండు నెలల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి రాగానే గూడూరు నియోజకవర్గానికి ఇప్పటి వరకు లేని అబివృద్ధి  తప్పకుండా తీసుకొస్తానన్నారు. మీ అందరికి తెలిసిన వ్యక్తిని, మీ బిడ్డగా, మీ అన్నగా, తమ్ముడిగా భావించి, నన్ను ఆశీర్వదిం చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కోరారు. అందరినీ కలుపుకుని వెళ్లి విజయం సాధిస్తా. నా మీద ఎంతో నమ్మకంతో టీడీపీ అధినేత  చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధానకార్యదర్శి లోకేశ్ బాబు  నాకు టికెట్టును కేటాయించారు. వాళ్లు నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. పార్టీ బలంగా ఉంది కాబట్టే.. టికెట్టు కోసం పోటీ ఎక్కువగా ఉంటుంది అని. టికెట్టు ప్రకటన తర్వాత.. చిన్నచిన్న అసంతృప్తులు సహజమే. త్వరలోనే టీకప్పులో తుఫాన్ లాగా సమసిపోతుంది అని అందరినీ కలుపుకుని వెళ్తా.. తప్పకుండా విజయం సాధిస్తాం అని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ స్పష్టం చేశారు.**

నమ్మబలికి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని మీరు అడిగిన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు. కొంగురు సురేష్ రెడ్డి, గొట్టిపల్లి పద్మనాబరెడ్డి, మస్తాన్ రెడ్డి, యారామాపు సురేంద్రరెడ్డి , బొజ్జ గోపాల్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, గొట్టిప్రోలు కమలాకర్ రెడ్డి, కొంగురు మహేష్ రెడ్డి, అల్తూరు రాజారెడ్డి, పొంగురు దయాకర్ రెడ్డి,కందిపటి క్రిష్టయ్య, కానుగురు సోమయ్య, కటకం శంకరయ్య, కమతం పెంచలయ్య, చాట్ల వెంకటేశ్వర్లు,ఏదేం రామయ్య, ముప్పాలా అశోక్, చాట్ల రవి, చాట్ల శ్రీను, చాట్ల చిన్నయ్య తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

## గూడూరు లో గెలిచేది నేనే...!

గూడూరు లో అభివృద్ధి చేసింది నేనే అని, రాబోయే ఎన్నికల్లో  గూడూరులో నేనే గెలిచేదని గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థుల పేర్లను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు విడుదల చేశారు. గూడూరు టీడీపీ అభ్యర్థిగా  పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ. ముందుగా ఫస్ట్ లిస్ట్ లో పాశిం సునీల్ కుమార్ పేరును ప్రకటించినందుకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సారి. గూడూరు లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచి చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతోవైసీపీ ప్రభుత్వానికి 151 సీట్లు ఇచ్చారని. కానీ ఆ నమ్మకాన్ని జగన్మోహన్‌రెడ్డి పోగొట్టుకున్నారన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అరాచక పాలన సాగిస్తూ. ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకి గురి చేసిందని మండిపడ్డారు. శ్రమను నమ్ముకుని ఎదిగిన తాను డబ్బులు సంపాదించుకోడానికి రాజకీయాల్లోకి రాలేదని. కష్టం విలువ తెలుసు కాబట్టే సొంతూరికి మేలు చేయాలని, నిరుపేద ప్రజలకు న్యాయం చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని అధికారంలోకి రాగానే. ఫస్ట్ గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లవేళలా మీ బిడ్డగా మీకు అండగా ఉంటానని మీ కష్టాలు తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.